# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 30.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 185 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


తదియ

శనివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-51. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 9-44 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: ఆశ్లేష తెల్లవారుజామున 5-42 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-19 నుంచి రాత్రి 7-06 వరకు. రాహుకాలం: ఉదయం 9-32 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-46 నుంచి ఉదయం 7-30 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-55 నుంచి తెల్లవారుజామున 5-42 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-51 గంటలకు.



**అయోధ్య బాలరాముడి ఎంపిక పూర్తి**

3 విగ్రహాల నుంచి ఒకటి ఖరారు చేసిన ట్రస్ట్ › 7



**ఎన్ఐఏ ఎస్పీగా విష్ణు వారియర్**

› 10



**రేపటి సంచికతో..**

ఆదివారం అనుబంధం 'బతుకమ్మ' స్థానంలో.. తిథి, వార, నక్షత్రాలతో కూడిన నమస్తే తెలంగాణ క్యాలెండర్-2024 ఉచితంగా అందుకోండి.



శుక్రవారం మేడిగడ్డ బరాజ్ పైభాగాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే వివేక్ తదితరులు

## తుమ్మిడిహట్టి కట్టి తీరుతం

- రీడిజైన్‌తో పాతచోటే బరాజ్ నిర్మిస్తాం
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కొనసాగిస్తాం
- మేడిగడ్డపై న్యాయవిచారణ జరిపిస్తాం
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతాం
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- నలుగురు మంత్రులతో మేడిగడ్డ పరిశీలన
- బరాజ్ స్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

› 2

**కాళేశ్వరం కరెక్టే..**

# కాంగ్రెస్‌వి కట్టుకథలే

## మంత్రుల పర్యటనతో ప్రాజెక్టుపై ఆరోపణలన్నీ డొల్లేనని తేటతెల్లం

- ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి..హంబక్
- 93 వేల కోట్లే ఖర్చయిందన్న మంత్రులు
- రాహుల్, రేవంత్.. అవినీతి ఎక్కడో చెప్తరా?
- 98 వేల ఎకరాల కొత్త ఆయకట్టు పెంపు
- 17 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- పీపీటీలో నిజాలు చెప్పిన మంత్రులకు థ్యాంక్స్
- ఇన్నాళ్లూ ఎకరాకూ నీళ్లవ్వలేదని ఎట్లా అన్నరు?
- మేడిగడ్డ ఘటనపై విచారణను కోరిందే మేము
- ఎంక్వయిరీకి ముందే అవినీతి అని తీర్పులిస్తరా?
- కాంగ్రెస్‌కు కడియం శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలన్నీ శుద్ధ అబద్ధాలని స్వయంగా ఆ పార్టీ ప్రభుత్వంలోని మంత్రుల బృందమే ఒప్పుకొన్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ఐదుగురు మంత్రుల బృందం మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి కాళేశ్వరం సాక్షిగా ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించారని చెప్పారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్వేతపత్రాల విడుదల, జ్యుడీషియల్ విచారణ, ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి అనేక బహిరంగసభల్లో చేసిన ఆరోపణలన్నీ హంబక్ › 2వ పేజీలో

### కాళేశ్వరం రీడిజైన్ సబబే

- ప్రాజెక్టుతో 17 లక్షల ఎకరాల స్థిరీకరణ
- 98 వేల ఎకరాల ఆయకట్టును సృష్టించాం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఈఎన్‌సీ

› 2



## దివ్యాంగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్

- కేంద్ర ఉద్యోగులకు సర్కారు తీపి కబురు
- 2016 జూన్ 30 నుంచి వర్తింపు
- లోక్‌సభ ఎన్నికల ముంగిట నిర్ణయం

› 7



సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాల కోసం పోటీపడుతున్న ప్రజలు

## గ్యారెంటీ దరఖాస్తులు ట్రంకు పెట్టెల్లోకి

**వార్డుకో బాక్స్.. కొనుగోలుకు మున్సిపల్ శాఖ ఆదేశం**



హైదరాబాద్‌లో అభయహస్తం దరఖాస్తులను కొబ్బరితాడుతో కట్టి తీసుకెళ్తున్న దృశ్యం

- దరఖాస్తుల స్వీకరణ తర్వాత చర్యలేమిటి?
- అధికార యంత్రాంగంలో కరువైన స్పష్టత
- పథకాల అమలుపై అర్హుల్లో అనేక సందేహాలు
- ప్రజాపాలనలో దరఖాస్తుల కోసం బారులు
- రాష్ట్రవ్యాప్తంగా అప్లికేషన్ పత్రాల కొరత
- భారీ క్యూలైన్లతో పలు చోట్ల తొక్కిసలాట
- మెదక్ జిల్లాలో గుండెపోటుతో వ్యక్తి మృతి
- శుక్రవారం ఒక్కరోజే 8 లక్షల దరఖాస్తుల రాక

› 3

### • హరీశన్నా.. రైతుబంధు పడలె



ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరుడి దశదిన కర్మకు ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరైన సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నది. జనం మధ్యనుంచి హరీశ్ నడుచుకుంటూ వస్తున్నప్పుడు పెద్దకేక వినిపించింది. ఆయన అటు చూడగానే.. కురవి మండలం కంచర్లతండాకు చెందిన రైతు బానోత్ వీరన్న ముందుకొచ్చారు. 'హరీశన్నా.. ఇంకా రైతుబంధు పడలేదు. పెట్టుబడికి ఇబ్బంది అవుతున్నది. కేసీఆర్ ప్రభుత్వం ఠంచనుగా పైసలు వేస్తుండె' అని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుబాధను అర్థం చేసుకున్న హరీశ్ మౌనంగా ముందుకు కదిలారు. › 10

### • నడిచొచ్చిన మీటర్



అమాయకపు తెలంగాణ పల్లె తల్లికి ఫొటోలోని బాయమ్మే ఓ ఉదాహరణ. ఉచిత కరెంటు దరఖాస్తుకు సర్వీస్ నంబర్ కావాలనడంతో తన పాత ఇంటి మీటరు పట్టుకొని దరఖాస్తు కేంద్రానికి వచ్చింది వృద్ధురాలు. › 10

### • ట్రాన్స్‘ఫార్మర్’ కష్టాలు..



భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్లపల్లిలో కరెంటు కోతలపై రైతులు ఆందోళనకు దిగారు. మండలంలో రోజుకు 8గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని.. అదికూడా ఉదయం 4 నుంచి 7వరకు, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు, సాయంత్రం మరో 3గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కరెంటుకోతలతో నాలుగు రోజుల్లో నాలుగుసార్లు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందంటూ కరెంటు తీగలను పట్టుకొని ఇలా నిరసన తెలిపారు.

### • ఆర్టీసీ బస్సెక్కిన 'అమ్మఒడి'!




గర్భిణులు నెలనెలా దవాఖానల్లో ఉచిత పరీక్షలు చేయించుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం అమ్మఒడి (102) వాహనాలను సమకూర్చింది. అయితే ఆ సేవల్లో కొన్నిచోట్ల అలసత్వం కనిపిస్తున్నది. ఆసిఫాబాద్ జిల్లా ఉషేగావ్ పీహెచ్‌సీ పరిధిలో ఐదు గ్రామాలకు చెందిన గర్భిణులను శుక్రవారం ఆదిలాబాద్ రిమ్స్‌కు వైద్యపరీక్షల కోసం తీసుకువెళ్లాల్సి ఉండగా, అంబులెన్స్ రాలేదు. దీంతో 8 మంది గర్భిణులను ఆర్టీసీ బస్సులోనే 70 కిలోమీటర్ల దూరంలోని ఆదిలాబాద్ తీసుకెళ్లి, వైద్యపరీక్షల తర్వాత మళ్లీ బస్సులోనే తీసుకువచ్చారు పీహెచ్‌సీ సిబ్బంది.

## ఉల్ఫాతో శాంతి ఒప్పందం

సంతకాలు చేసిన కేంద్రం, అస్సాం ప్రభుత్వం › 7

## ఎంబీఏ క్రాష్ కోర్సు బూటకం

- 10 రోజుల్లోనే పూర్తిపై తప్పుదోవ పట్టిస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లు › 7
- విద్యార్థులను హెచ్చరించిన ఏఐసీటీఈ



# సార్వత్రిక సమరానికి సన్నాహం

- 3 నుంచి బీఆర్ఎస్ వరుస సమావేశాలు
- తెలంగాణభవన్‌లో సెగ్మెంట్ల వారీగా భేటీలు
- పాల్గొననున్న కేటీఆర్, ఇతర ముఖ్యనేతలు




హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): సార్వత్రిక ఎన్నికల పోరుకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సిద్ధమవుతున్నది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు జనవరి 3వ తేదీ నుంచి లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, సెక్రటరీ జనరల్ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితర ముఖ్యనాయకులు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు. తెలంగాణ భవన్ వేదికగా మొత్తం రెండు విడతల్లో 16 రోజులపాటు ఈ సమావేశాలు జరగనున్నాయి. 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మొదటి విడుత సమావేశాలు జరుగుతాయి. సంక్రాంతి నేపథ్యంలో మూడురోజుల విరామం తర్వాత 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మిగతా నియోజకవర్గాల సమావేశాలు జరుగనున్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంతో మొదలై హైదరాబాద్, సికింద్రాబాద్‌తో ఈ సమావేశాలు › 10వ పేజీలో

### • ఏటీఎంలో బంగారం




హైదరాబాద్ ఆమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో గోల్డ్ ఏటీఎంను ఏర్పాటు చేశారు. డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా యూపీఐ విధానంలో కావలసిన బంగారు, వెండి నాణేలను డ్రా చేసుకునేలా 'గోల్డ్ సిక్కా' సంస్థ దీన్ని ప్రారంభించింది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి డబ్బులు చెల్లిస్తేచాలు.. అర గ్రాము నుంచి 100 గ్రాముల వరకు బంగారు, వెండి నాణేలను పొందవచ్చు. తమ సంస్థ 99.99శాతం ప్యూరిటీతో నాణేలను అందచేస్తుందని గోల్డ్ సిక్కా సంస్థ చైర్మన్ అంబికా బర్మన్, సీఈవో సయ్యద్ తారుఖ్ తెలిపారు.

## స్టాఫ్‌నర్స్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో

# గందరగోళం

- తక్కువ మార్కులు వచ్చినా మెరిట్ జాబితాలో పేర్లు!
- కొత్తగా జతచేసిన 1,800 పోస్టుల్లో మాకు అన్యాయం
- రిక్రూట్‌మెంట్ బోర్డు వద్ద ఆరో జోన్ అభ్యర్థుల ఆందోళన
- జోన్ల వారీగా ఫలితాల వెల్లడిలో అధికారుల నిర్లక్ష్యం



హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 7 వేల స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి శుక్రవారం ప్రారంభమైన సర్టిఫికెట్ వెరిఫికేషన్ తీవ్ర గందరగోళానికి దారితీసింది. బండ్లగూడ జాగీర్‌లోని ఎక్సైజ్ అకాడమీలో శుక్రవారం నుంచి అధికారులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభించారు. అయితే, పోస్టుల భర్తీలో తమకు అన్యాయం జరిగిందంటూ కొంత మంది అభ్యర్థులు కోఠిలోని మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు వద్ద ఆందోళన చేపట్టారు. మెరిట్ లిస్ట్ తప్పుల తడకగా ఉన్నదంటూ మండిపడ్డారు. తమకంటే తక్కువ మార్కులు వచ్చిన వారి పేర్లు జాబితాలో ఉన్నాయని తమ నంబర్లు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. ఏండ్లుగా కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నా వెయిటేజీకి సంబంధించిన మార్కులు కలపలేదని మరికొందరు ఆరోపించారు. కొత్తగా జత చేసిన 1800 పోస్టుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ 6వ జోన్‌కు చెందిన కొందరు అభ్యర్థులు వాపోయారు. కేవలం 11 పోస్టులు మాత్రమే కలిపారంటూ మండిపడ్డారు. దీంతో మిగతా జోన్లలో తక్కువ మార్కులు వచ్చినవారికి కూడా పోస్టింగ్ వచ్చిందని, తమకు ఎక్కువ మార్కులున్నా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన బోర్డు అధికారులు.. అభ్యర్థుల అందరి నుంచి రాతపూర్వక ఫిర్యాదులు తీసుకున్నారు. ఒకవేళ ఎవరికైనా అన్యాయం జరిగినట్టు తేలితే.. తిరిగి మెరిట్ లిస్ట్‌లో పెట్టి, వెరిఫికేషన్ నిర్వహిస్తామన్నారు.

**అడుగడుగునా అధికారుల నిర్లక్ష్యం..**

స్టాఫ్ నర్స్ పోస్టుల ఫలితాల వెల్లడిలో బోర్డు అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. ఇవన్నీ జోనల్ క్యాడర్ పోస్టులు. కాబట్టి మెరిట్ జాబితాలో జోన్ల వారీగా ఫలితాలు వెల్లడించాల్సి ఉంటుంది. ఏయే జోన్‌లో కటాఫ్ ఎంత ఉన్నదో, ఎంత మందిని సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం పిలిచామో స్పష్టంగా వివరించాలి. కానీ, కనీసం జోన్ల వారీగా మెరిట్ లిస్టులు కూడా ఇవ్వలేదు. జోన్ల వారీగా కటాఫ్ ప్రకటించలేదు. ఫలితంగా చాలామంది › 10వ పేజీలో